క్లుప్తంగా

బిజేంద్రారెడ్డిని మళ్లీ గెలిపించండి



నల్లగట్లలో ప్రచారం చేస్తున్న అవంతికా రెడ్డి

ఆళ్లగడ్డ: ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డిని భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించాలని గంగుల అవంతికా రెడ్డి కోరారు. ఇంటింటికి ప్రచారంలో భాగంగా ఆమె ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డితో కలిసి రూరల్ మండలం నల్లగట్ల గ్రామంలో ప్రచారం చేశారు. భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

లోక కల్యాణార్థం హోమాలు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక సంజీవనగర్ రామాలయంలో శనివారం సాయంత్రం శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో లోక కల్యాణం కోసం వినాయక, ధన్వంతరి, సుదర్శన హోమాలు నిర్వహించి పూర్ణాహుతి గావించారు. స్వామి వారి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజనం తదితర ప్రత్యేక పూజలు చేపట్టి పట్టువస్త్రాలతో అలంకరించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రుద్రవరం: పట్టణ సమీపంలోని లక్ష్మీగోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మవార్లకు ఉదయాన్నే నిత్య పూజలు గావించి ప్రత్యేకంగా అలంకరించారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

ఉయ్యాలవాడ : మండలంలోని సుద్దమల్ల, ఇంజేడు, ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ గ్రామాల్లో వెలిసిన ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరి స్వామి, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి వార్లకు అభిషేకాలు, కుంకుమార్చన, ఆకు పూజలు చేశారు.

చెంచులకు ప్రత్యేక వైద్య శిబిరాలు

నంద్యాలటౌన్: వేసవిలో చెంచులకు ప్రత్యేక వైద్య శిబిరాలు, విడిది కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి తెలిపారు. శనివారం స్థానిక ఎన్‌టీఆర్ కాంప్లెక్స్‌లోని రెడ్ క్రాస్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యారోగ్యాధికారి సహకారంతో సొసైటీ నంద్యాల బ్రాంచ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రద్దీ ఎక్కువగా ఉన్న కార్యాలయాల్లో, జాతరలు, ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాల్లో విడిది కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర మందులు అందుబాటులో ఉంచి రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు.

వలంటీర్ల రాజీనామా

ఉయ్యాలవాడ : మండల కేంద్రానికి చెందిన ఐదుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘురాంకు అందజేశారు.

నంద్యాల(అర్బన్): చాపిరేవుల, చాబోలు గ్రామాలకు చెందిన 33 మంది వలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులు అంకన్న, నరేంద్రకు అందజేశారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



రుద్రవరంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ షర్ఫుద్దీన్

రుద్రవరం: ఎన్నికల్లో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ అన్నారు. మండల కేంద్రం రుద్రవరంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఆయన ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభ్యర్థులకు, గ్రామాల్లో నాయకులకు ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించామన్నారు. రౌడీషీటర్లు, ముద్దాయిలు వంటి వారిని తమ వెంట ఉంచుకోవద్దని ఎమ్మెల్యే అభ్యర్థులకు చెప్పామన్నారు. అనుమతులు లేని వాహనాల్లో తిరగొద్దని, వాహనాల్లో ఐదుగురికి మించి ఉండొద్దని, ఆయుధాలు ఉంచుకోవద్దని చెప్పారు. శిరివెళ్ల సీఐ చంద్రబాబు, రుద్రవరం ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

టీడీపీ వర్గీయుడి దౌర్జన్యం



పొలాల రస్తాను దున్నేసిన దృశ్యం

రుద్రవరం: మండలంలోని ఆర్.కొత్తపల్లె వద్ద గ్రామానికి చెందిన టీడీపీ వర్గీయుడు నరసింహారెడ్డి శనివారం చందలూరు రోడ్డు, పొలాల రస్తాను దున్నేశాడు. ఉదయాన్నే అటు వైపు వెళ్లిన రైతులు ఆర్.కొత్తపల్లె–చందలూరు గ్రామాల మధ్య లింకు రోడ్డు దున్నేయడాన్ని గమనించి అవాక్కయ్యారు. ఆయా గ్రామాల మధ్య ఎన్నో ఏళ్ల నుంచి లింకు రోడ్డు ఉంది. గత ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో రోడ్డు గుంతల మయమైంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సర్పంచు గంధం సావిత్రమ్మ మండల నిధులు వినియోగించి ఆ గుంతలను పూడ్చి గ్రావెల్ రోడ్డు వేయించారు. రోడ్డును దున్నేసిన విషయం తెలుసుకుని రైతులంతా రుద్రవరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

పేదల పక్షపాతిని మరోసారి ఆదరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి



భీమవరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి



ప్రజలను ఓటు అడుగుతున్న శిల్పా రవి

బొమ్మలసత్రం: ఐదేళ్లుగా పేదల సంక్షేమం కోసం అహర్నిషలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని దేవనగర్, శ్యామ్‌నగర్ ప్రాంతాల్లో 26వ వార్డు కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యురాలు శోభారాణి, 27వ వార్డు ఇన్‌చార్జ్ బాషా, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం నాడు నేడు ద్వారా విద్య, వైద్య రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. కోవిడ్ సమయంలో ప్రతి ప్రభుత్వాసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్లను నెలకొల్పడమే కాకుండా మెరుగైన వైద్యం కోసం క్వారెంటైన్ సెంటర్లను ఏర్పాటు చేసి జనం ప్రాణాలను కాపాడారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు మద్దిలేటి, ముర్తుజ, మాబాషా, ఇస్మాయిల్, షాలి, అశోక్,కుమార్, దాదా, మునిస్వామి, శిఖామణి, రమేష్, ప్రభుదాసు, కత్తి, కరీం, బొమ్మదాసు, గుర్రాల రవి, అనిల్, నరసింహ, బోయపరమేష్, రమేష్, వలి, కార్తిక్‌రెడ్డి, కారురవి, కిరణ్, శాంతయ్య, శ్రీను, ఈశ్వర్, కరిముల్లా పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): గత ఐదేళ్లలో భీమవరం గ్రామం ఎంతో అభివృద్ధి సాధించిందని, దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి మండలంలోని భీమవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాతో కలిసి ప్రచారం చేశారు. గోపవరం వంశీధర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ రూ.3.50కోట్ల వ్యయంతో భీమవరం – కొత్తపల్లె వరకు బీటీ రోడ్డు నిర్మించామన్నారు. రూ.45లక్షలతో పాఠశాలలను అభివృద్ధి చేశామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశామని వివరించారు. నాయకులు బలరామ సుబ్బారెడ్డి, పెద్దరామసుబ్బారెడ్డి, చిన్నరామసుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



విశ్వనగర్ వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి



6వ వార్డులో ప్రచారం చేస్తున్న శిల్పా రెడ్డి

బొమ్మలసత్రం: పేదలందరూ చదువుకోవాలని జగనన్న అమ్మ ఒడి పథకం కింద తల్ల ఖాతాలో నగదు జమ చేస్తున్నారని, దీంతో ఎంతో మంది పిల్లలు బడులకు వెళ్తున్నారని, ఇలాంటి కార్యక్రమం ఇంతకు ముందు దేశంలో ఎక్కడైనా ఉందా అని ఎమ్మెల్యే శిల్పా రవి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నను మరోసారి ఆదరించాలని కోరారు. శనివారం స్థానిక విశ్వనగర్ వీధిలో కౌన్సిలర్ సుబ్బలక్ష్మి, ఇన్చార్జ్ సుబ్బరాయుడు నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

6 వ వార్డులో .....

పట్టణ,లోని 6 వ వార్డులో కౌన్సిలర్ పురేందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ భీమునిపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సోదరి శిల్పా రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో ఇంతకు ముందెన్నడూ ఇన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేవలం వైఎస్సార్‌సీపీ నాయకత్వంలో జరిగిందని, ఆ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. కన్నీ అమీర్‌బాషా, ఆఫీస్, అబ్దుల్ రహీమ్, మహమ్మద్ అలీ, అబ్దుల్ కలామ్, షేక్ అమీర్, ఆకుల రవి, ఈశ్వరయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, గురుప్రసాద్, చంద్ర, అశోక్, సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, శ్రావణి, లిల్లి, బీబీ, మున్ని పాల్గొన్నారు.



ఎం.చింతకుంట్లలో ప్రచారం చేస్తున్న రమాదేవి

గోస్పాడు: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సతీమణి రమాదేవి ప్రజలను కోరారు. మండలంలోని ఎం.చింతకుంట గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంపీటీసీ మహేశ్వరమ్మ, సర్పంచ్ మల్లేశ్వరమ్మ, నాయకులు భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీకి మరోసారి భంగపాటు తప్పదు



చాగలమర్రిలో ప్రచారం చేస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి


చాగలమర్రి: ఐదేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రచారంలో తమకు సానుకూలంగా స్పందించడం చూస్తుంటే ఈ ఎన్నికల్లో టీడీపీకి మరోసారి భంగపాటు తప్పదని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నంద్యాల జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, మైనారిటీ నాయకులు చక్రం ముల్లా షబ్బీర్ అహ్మద్, నాయబ్‌రసూల్, వి.మహబూబ్ షరీఫ్‌తో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 18వ వార్డులోని పాత బస్టాండ్ నుంచి బత్తుల వారి వీధి, కోటగడ్డ, మెయిన్‌బజార్, గాంధీ సెంటర్, చిన్నమకానం, పెద్దమకానం వీధుల్లో ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా బిజేంద్రారెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సేవాదళ్ అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, ముల్లా ఖాదర్‌బాషా, వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, సర్పంచ్ గోవిందయ్య, ఉప సర్పంచ్‌లు షేక్.మహమ్మద్ సోహెల్, ఎ.జగదీశ్వరరెడ్డి, అన్నాజి రఫీ, వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీరెడ్డి, ఎం.ఫయాజ్, పత్తినారాయణ, ఖాజాహుసేన్, సుడిగాలి షరీఫ్,మహబుబ్‌సున్న, కె.అబ్దుల్లా, ముల్లా బురాందీన్, గేట్ల మాబుబ్, రాచమడుగు రమణ, శ్రీనివాసులరెడ్డి, ముల్లా షేక్షావలి, షఫి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



చాగలమర్రిలో గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

చాగలమర్రి: స్థానిక 18వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ అలంసాగారి జోహరుద్దీన్, 16వ వార్డులో టీడీపీకి చెందిన కార్పెంటర్ జమాల్ బాషాతో పాటు సుమారు 12 కుటుంబాలకు చెందిన 40 మంది శనివారం జలవనురుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అలంసాగారి జోహరుద్దీన్, కార్పెంటర్ జమాల్ బాషా, ఖాజాహుసేన్, మహబూబ్ బాషా తదితరులున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్‌బాబులాల్ ఉన్నారు.



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 11వ వార్డు టీడీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

బొమ్మలసత్రం: కౌన్సిలర్లు తమీమ్, తబ్రేజ్ ఆధ్వర్యంలో ఆయా వార్డులకు చెందిన టీడీపీ నాయకులు ఆబీల్‌బాషా ఖాన్, ఉమాహున్ ఖాన్, సలామ్‌ఖాన్, చాంద్‌బాషా శనివారం వైఎస్సార్సీపీ లో చేరారు. వారికి మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, డాక్టర్ నౌమన్ కండువా కప్పి ఆహ్వానించారు.

మహిళ ఆత్మహత్య


గోస్పాడు: జూలేపల్లెకు చెందిన లక్ష్మీదుర్గ(31) కల్లాపు రంగు తాగి శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఓబులేసుకు, పొన్నాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదుర్గకు 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలంగా ఆమె కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు చోట్ల చికిత్స చేయించిన నయం కాలేదు. దీంతో ఇంట్లో కల్లాపు రంగు తాగి అపస్మారకస్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



బి.నాగిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న మనోహర్ రెడ్డి, సారిక

రుద్రవరం: మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, గంగుల సారికారెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని బి.నాగిరెడ్డి పల్లె, మాచినేనిపల్లె గ్రామాల్లో శనివారం వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రమణ, జాన్, శేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పుల్లారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మోహన్, బాలీశ్వరెడ్డి, వినోద్, హరినారాయణ, మధు, తిరుపతిరెడ్డి ఉన్నారు.

హోరాహోరీగా 'బార్' ఎన్నికలు



ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం హోరాహోరీగా జరిగాయి. ఉదయం 9 నుంచి ప్రారంభమై మధ్యాహ్నం 2గంటల వరకు సాగాయి. మొత్తం 334 ఓట్లు పోలవగా.. 15 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. అధ్యక్ష పదవికి రావినూతల దుర్గాప్రసాద్ తన ప్రత్యర్థి నందీశ్వరరెడ్డిపై 99 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జనరల్ సెక్రటరీగా భూపణి వెంకటేశ్వర్లు తన ప్రత్యర్థి శ్రీనివాసులుపై 141 ఓట్ల మెజార్టీ సాధించారు. స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా భూమా వెంకటరెడ్డి తన ప్రత్యర్థి చిన్నలింగమయ్యపై 141 ఓట్లతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్‌గా పీడీహెచ్ బాబు, పాణ్యం శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీగా రామకృష్ణ, ట్రెజరర్‌గా మద్దిలేటి రెడ్డి, లైబ్రేరియన్ సెక్రటరీగా జీవన్‌రాజు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల నియామవళి సభ్యులు రామకృష్ణయ్య, సుధాంశరెడ్డి, రఘుప్రకాష్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోపై హర్షాతిరేకాలు



సాక్షినెట్‌వర్క్: ఎన్నికల సందర్భంగా నవరత్నాలు ప్లస్ పేరుతో వైఎస్సార్‌సీపీ నూతన మేనిఫెస్టో విడుదల చేసింది. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలోని అంశాలను నెరవేర్చి మేనిఫెస్టోకు ఎనలేని ప్రాధాన్యత తీసుకొచ్చిన ఘనత జగనన్నదే. అప్పటి వరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత చెత్తబుట్టలో వేసేవారు. అలాంటిది హామీలన్నీ అమలు చేసి కొత్త సంప్రదాయానికి తెరతీశారు. దీంతో జగనన్నపై ప్రజలకు నమ్మకం పెరిగింది. మాట ఇస్తే తప్పరని నిరూపితమైంది. దీంతో ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టోపై వివిధ వర్గాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

జగన్ చెబితే చేస్తాడంతే..



వైఎస్సార్ పింఛన్ కానుక ప్రస్తుతం ప్రతినెలా రూ.3వేలు ఇస్తున్నారు. ఇక నుంచి రూ.3,500 పెంచుతామని మా మనువడు జగన్ చెప్పగానే సంతోషమేసింది. మాలాంటి ముసలోల్లకు ఇంటికొచ్చి చెప్పిన మొత్తం అందజేస్తున్నాడు. అంతిస్తాం, ఇంతిస్తాం అని ఏమి ఇవ్వని వారి గురించి మాట్లాడం. జగన్ చెప్పాడంటే ఏదైనా చేస్తాడు.. అంతే..జగన్ వచ్చినప్పటి నుంచి పింఛన్ కోసం మేం ఇబ్బంది పడలేదు. ఇంతకంటే ఏం కావాలి.

–బాలవెంకటమ్మ, దొర్నిపాడు

ఆరోగ్యశ్రీ పేదలకు వరం



కొన్ని నెలల క్రితం నాకు ఆరోగ్యశ్రీ ద్వారా గుండె శస్త్ర చికిత్స చేశారు. గుండె వేగంగా కొట్టుకుంటుందని వైద్యుల వెంటనే ఆపరేషన్ చేయాలని, అది చాలా ఖర్చుతో కూడుకుందని చెప్పారు. అయితే నా దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయడమే కాకుండా నా వైద్య ఖర్చులకు కొంత సొమ్ము ప్రభుత్వం అందించి తరచూ చెకప్‌లు కూడా చేస్తున్నారు. ఇంత మంచి చేసిన వారిని మరిచిపోతే భవిష్యత్ ఉండదు. మంచి చేసిన జగనన్న మళ్లీ గెలవాలి.

– మస్తాన్‌బీ, 7వ వార్డు నంద్యాల

మా కుటుంబానికి నిజంగా నేస్తమే



ఈబీసీ నేస్తం రూ.1.05 లక్షల వరకు పెంచడం నిజంగా మా కుటుంబానికి గొప్ప నేస్తమనే చెప్పాలి. ఎందుకంటే గతంలో రూ.45 వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ సొమ్మును పెంచడం గొప్ప విషయం. మా పిల్లల చదువులకు ఈ సొమ్ము ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఆలాగే ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కుతాం. – నాగమణి, కోటకందుకూరు

జగన్‌మోహన్‌రెడ్డి వస్తే రైతులంతా సంతోషంగా ఉంటారు



జగనన్న అందజేసిన రైతు భరోసా సొమ్ము నాకు ఐదేళ్లలో రూ.67,500 లబ్ధి చేకూరింది. ఇలా రైతులను ఇంత వరకు ఆదుకున్న పాలకుడు లేడు. జగన్ ఇచ్చిన తరువాత నేను కూడా ఇస్తానంటే ఎందుకు నమ్ముతారు. గతంలో ఎందుకు ఇవ్వలేదు. మాట ఇస్తే తప్పని నాయకుడు జగన్ మళ్లీ గెలిస్తే ఆ సొమ్ము రూ.16వేలకు పెంచుతానని చెప్పాడు. ఆయన వస్తేనే రైతులు బాగుంటారు.

–తిమ్మయ్య, రైతు, నంద్యాల

తోఫాలో చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిదే



షాదీతోఫా అనేది ఊరికే ఇచ్చేదాని కంటే చదువుకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయం తీసుకోవడం మంచి విషయం. ఎందుకంటే చాలా మంది కనీసం 10వ తరగతి వరకు చదువుకుంటారు. దీని వల్ల నిరక్షరాస్యత కూడా తగ్గిపోతుంది. ఈ నిర్ణయం వల్ల చదువుకు విలువ పెరుగుతుంది.

– అమీర్‌బాషా, ఆళ్లగడ్డ

వాహన మిత్ర ద్వారా ఎంతో లబ్ధి



వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా ఇప్పటి వరకు లబ్ధి పొందాం. మళ్లీ గెలిస్తే ఈ పథకాన్ని కొనసాగిస్తానని జగనన్న చెప్పడం సంతోషం. ఈ ఐదేళ్లలో రూ.50 వేలు అందింది. వాహనాల కొనుగోలులో ఆరు శాతానికి మించిన వడ్డీని భరిస్తాననడం అభినందనీయం.

–నాగేశ్వరరావు, ట్యాక్సీ డ్రైవర్, నంద్యాల

రైతుకు నిజమైన భరోసా



వైఎస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు రైతులకు నిజమైన భరోసా అని చెప్పాలి. అలాగే పంటరుణాల కొనసాగింపు, ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు అండగా నిలవడం శుభపరిణామం. గతంలో ఏ ప్రభుత్వం వారిని ఆదుకోలేదు. సన్నకారు రైతులకు పెట్టుబడి సాయం మంచిదనే చెప్పాలి.

– శేషు రమేష్, ముత్యాలపాడు

అమ్మఒడి పెంపుతో ఆనందం



నాలుగేళ్లుగా అమ్మఒడి పథకం సొమ్ము తీసుకున్నాం. ప్రస్తుతం రూ. 15వేల నుంచి రూ.17వేలకు పెంచారు. పెరిగిన మొత్తంతో మా పిల్లలకు మరింత బాగా చదివించడానికి అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా ఈ మొత్తం కోసమైనా పిల్లలను బడికి పంపుతారు. భవిష్యత్ తరాలు బాగుంటాయనే జగనన్న తల్లులకు నగదు ఇవ్వాలని నిర్ణయించాడు.–వెంకటలక్ష్మమ్మ, చాకరాజువేముల

గడ్డివాముల దగ్ధం

దొర్నిపాడు: మండలంలోని డబ్ల్యూ కొత్తపల్లె గ్రామంలో శనివారం గడ్డివాములు దగ్ధమయ్యాయి. మాధవరెడ్డి, తానేష్‌రెడ్డి, పరమేశులు, రామకృష్ణ, ప్రసాద్, లక్ష్మిరెడ్డి, శివసుబ్బరాయుడులకు చెందిన 8 వాములు కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. సుమారు రూ.5లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా, లేకా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారా అని ఆరా తీసుస్తున్నారు.

ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

నంద్యాల టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో మార్చి నెలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులను జిల్లా ప్రజా రవాణాధికారి రజియా సుల్తానా అభినందించారు. శనివారం కండెక్టర్లు మల్లికార్జున, శేషన్న, తిరుపాలు, రాజు, రాయుడు, డ్రైవర్లు డీఎస్ రావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, వలి, కేజీపీరెడ్డిని అభినందించి ప్రశంశ పత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ మద్దిలేటినాయుడు, అసిస్టెంట్ ఇంజినీర్ విజయ్ కుమార్, స్టేషన్ మేనేజర్ తిమ్మయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



అల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిద్దార్థరెడ్డి, నాయకులు



సుద్దమల్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ

ఉయ్యాలవాడ : సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనందరెడ్డిని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఆళ్లగడ్డ నాయకులు సిద్దార్థరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఆరికట్ల శివరామకృష్ణారెడ్డి, ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం మండలంలోని అల్లూరు,ఎస్ కొత్తపల్లె గ్రామాల్లో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ గ్రామ ఉపసర్పంచ్ కూలూరు రామకృష్ణారెడ్డి, దుత్తల మహేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, ముసాని శివానందరెడ్డి, నాగశేషారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల రెడ్డి, ఎర్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాయని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పడిగెపాడు, సుద్దమల్ల గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్‌లు హసానమ్మ, రామమద్దిలేటిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, దుత్తల మీనా, పోచా రాధమ్మ పాల్గొన్నారు.